GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్

ఈ యేడాదిలోనే రైతన్నలకు రూ. 55వేల కోట్లు

- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్

- కొత్తూరు రైతువేదిక వద్ద రైతు సంబురం

టీ మీడియా, నవంబర్ 30, సత్తుపల్లి

రైతును రాజును చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, ఈ నేపథ్యంలోనే రైతన్నల సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఈ యేడాదిలోనే రూ. 55వేల కోట్లను ప్రభుత్వం వెచ్చించిందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని కొత్తూరు రైతు వేదిక వద్ద ప్రజాపాలన సంబురాలు ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. మిఠాయిలు పంచారు. టపాసులు కాల్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలికారు. మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రైతు పండుగ సంబురాన్ని కొత్తూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన బిగ్‌స్క్రీన్ నుంచి ప్రత్యక్ష ప్రసారాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ వీక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభోగతి పాలైందని, ప్రజలు మంచి నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు జై కొట్టారని కాంగ్రెస్ శ్రేణుల హర్షధ్వానాల మధ్య ఎమ్మెల్యే అన్నారు. గులాబీల పాలనలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పట్టమని రూ. 1లక్ష రుణమాఫీని కూడా చేయలేని చేతగాని ప్రభుత్వంగా ప్రజల మనస్సులో మిగిలిపోయిందని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. ఎన్నికలొస్తేనే గాని వాళ్లకు ఇటు ప్రజలు, అటు రైతులు గుర్తుకు వచ్చే పరిస్థితులు గత 10 యేండ్లలో ప్రజలు చవి చూశారన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల పక్షపాతి అని చెప్పుకోవడమే చెప్పారు.

సంపుటి : 6 | సంచిక : 63 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : డిసెంబర్-01-2024 | పేజీలు : 3

ఓటమికి అసలైన కారణాలు ఏంటి..?

టీ మీడియా, నవంబర్ 30,ఢిల్లీ:

వరుస పరాజయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు తమ ఓటమికి గల అసలు కారణాలను గుర్తించే ప్రయత్నం ప్రారంభించింది. ఇన్నేళ్లుగా 'ఆత్మస్తుతి %-% పరనింద' అన్న చందంగా తమ ఓటమికి ఇతరులనే కారణాలుగా నిందిస్తూ వచ్చిన ఆ పార్టీ తాజాగా జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (%జఔజ%) సమావేశంలో కొంతమేర ఆత్మపరిశీలన చేసుకుంది. మరీ ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శనపై ఆ పార్టీలో అంతర్మథనం మొదలయ్యింది. తమ లోపాలు, బలహీనతలను గుర్తించే స్థితికి చేరుకుంది. గత పదేళ్లలో జరిగిన అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజాదరణ పొందలేకపోయింది. ఒకట్రెండు రాష్ట్రాల్లో అధికారం చేపట్టగలిగినప్పటికీ.. అక్కడ ప్రత్యర్థులపై వ్యతిరేకతే ఆ పార్టీని గెలిపించింది తప్ప ప్రజల్లో పెరిగిన ఆదరణ కాదన్నది జగమెరిగిన సత్యం. అందుకే ఒకసారి అధికారం చేపట్టిన రాష్ట్రంలో వరుసగా మరోసారి గెలవలేకపోతోంది. ఆ పార్టీ ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ మాత్రం ఐదేళ్ల పాలన తర్వాత సహజంగా ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమిస్తూ.. సానుకూల ఓటుతో వరుసగా రెండోసారి, మూడోసారి సైతం గెలుపొందుతూ దూసుకుపోతోంది. తాము గెలిచినప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు పై కలగని అనుమానాలు, సందేహాలు.. ప్రత్యర్థి గెలిచినప్పుడు మాత్రమే వెలిబుచ్చుతున్న కాంగ్రెస్ పార్టీ.. తాజాగా మహారాష్ట్ర ఓటమి అనంతరం మరోసారి ఆ రాగం అందుకుంది. ఈ విషయంలో 'పరనింద' వీడకపోయినా.. వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీలో నెలకొన్న లోపాలు, బలహీనతలు, సమస్యలను మాత్రం కొంతమేర గుర్తించగలిగింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన ప్రారంభోపన్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు.

ఐక్యత, క్రమశిక్షణ

కాంగ్రెస్ పార్టీ అంటేనే అనైక్యతకు మారుపేరుగా, క్రమశిక్షణారాహిత్యానికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకుంటారు. ఒక అంశంపై ఒక్కో నేత ఒక్కోలా స్పందిస్తుంటారు. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా మాట్లాడుతుంటారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవిని ఆశించి భంగపడ్డ నేతలు వేరు కుంపట్లకు తెరలేపుతూ సొంత ప్రభుత్వాలను, తద్వారా పార్టీని ఇబ్బందులకు గురిచేస్తుంటారు. పార్టీ నిర్ణయాన్ని శిరోధార్యంగా భావించకుండా ధిక్కరిస్తూ అది తమ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి కొలమానంగా చెబుతుంటారు.

కాంగ్రెస్‌లో మొదలైన అంతర్మథనం..!

అదే భారతీయ జనతా పార్టీలో అంతర్గతంగా ఎన్ని విబేధాలున్నా, స్పర్థలున్నా సరే.. అత్యంత క్రమశిక్షణ పాటిస్తూ పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తుంటారు. ఖర్గే ప్రసంగంలో ఆయన ఈ రెండు అంశాల గురించే గట్టిగా నొక్కి చెప్పారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని, సంస్థాగత లోపాలు, బలహీనతలను సరిదిద్దుకోవాలని హితవు పలికారు. ఐక్యత లేకుండా పరస్పర వ్యతిరేక ప్రకటనలు పార్టీకి తీరని నష్టం కల్గిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఐక్యంగా పోరాడి, ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకోవడం మానేస్తే తప్ప, ప్రత్యర్థులపై పైచేయి ఎలా సాధించగలం అంటూ క్లాస్ తీసుకున్నారు. "మనం కఠినమైన క్రమశిక్షణను పాటించడం ముఖ్యం. ప్రతి సందర్భంలోనూ ఐక్యంగా ఉండాలి. పార్టీకి క్రమశిక్షణ అనేది ఆయుధం. కలసికట్టుగా ఉంటేనే గెలుస్తాం. విడిపోతే పడిపోతాం. పార్టీ బలంగానే ఉంటేనే మనం బలంగా ఉంటాం అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అంటూ ఆయన హితబోధ చేశారు.

సంస్థాగత నిర్మాణం

130 ఏళ్లకు పైగా చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీకి విద్యార్థి విభాగం నుంచి మొదలుపెట్టి, యువజన, రైతు, మహిళా, మైనారిటీ, ఓబీసీ.. ఇలా అనేక అనుబంధ సంస్థలు, విభాగాలతో పటిష్టమైన యంత్రాంగం ఉంది. కానీ బీజేపీతో పోల్చుకుంటే ఈ పార్టీలో కనిపించే స్పష్టమైన తేడా ఒక్కటే. ఏ పార్టీలోనైనా పదవులు, అధికారం కోసం కార్యకర్తలు పనిచేస్తుంటారు. అయితే బీజేపీలో వైవాహిక జీవితాలను సైతం త్యాగం చేస్తూ పూర్తిగా పార్టీకే అంకితమయ్యే నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముందు పదవి, ఆ తర్వాతే ఏదైనా అన్న భావన ఎక్కువగా కనిపిస్తుంది. పదవి కోసం కీచులాటలు పీతల గంపను తలపిస్తాయి. నిస్వార్థంగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసేవారి సంఖ్య చాలా తక్కువ. అటు బీజేపీలో పోలింగ్ బూత్ స్థాయి వరకు పటిష్టమైన నిర్మాణంతో దేశం కోసం, మతం కోసం అంటూ పనిచేసే కార్యకర్తల యంత్రాంగం ఉంటే.. ఇటు కాంగ్రెస్ పార్టీలో ముఖ్యంగా అదే కొరవడింది. ఖర్గే ప్రసంగంలో పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడం గురించి కూడా ప్రధానంగా ప్రస్తావించారు. ఓటర్ల జాబితా తయారు చేయడం నుంచి ఓట్ల లెక్కింపు వరకు అహర్నిశలు పనిచేసే కార్యకర్తల యంత్రాంగం అవసరమని ఆయన తెలిపారు. అనేక రాష్ట్రాల్లో ఈ యంత్రాంగం సరిగా లేదని, పార్టీ బలోపేతం కావాలంటే బూత్ స్థాయి నుంచే అది జరగాలని సూచించారు.

స్థానికాంశాలు గుర్తించండి

కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలనలో గుర్తించిన మరో లోపం స్థానిక సమస్యలు, అంశాలను గుర్తించలేకపోవడం. ఎన్నికల్లో ఓటర్లను అత్యధికంగా ప్రభావితం చేసేవి స్థానికాంశాలే. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై విద్యాధికులు తప్ప సామాన్యులు పెద్దగా దృష్టి పెట్టరు. కానీ కాంగ్రెస్ అదానీ ముడుపులు %-% అమెరికాలో కేసు వంటి అంతర్జాతీయ అంశాలు, సామాన్యుడికి అర్థంకాని అంశాలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఉంటుంది. వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే తాము ఓడిపోయినంత మాత్రాన నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు సమస్యలు

మిగతా 3లో..

ఆర్థిక వివాదాల్లో వైసీపీ అధినేత...

ఆర్థిక వివాదాల్లో వైసీపీ అధినేత...

అసత్యాలు ప్రచారం చేస్తే రూ.100 కోట్ల దావా వేస్త

టీ మీడియా, నవంబర్ 30,అమరావతి:

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చుట్టూ మళ్ళీ వివాదాలు అలుముకుంటున్నాయి. గతంలో అధికారంలో ఉండగా సోలార్ విద్యుత్ కొనుగోళ్లకు చేసుకున్న ఒప్పందాలపై వస్తున్న విమర్శలు వైఎస్ జగన్ చుట్టూ ముసురుతున్నాయి. ఇప్పటికే వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అక్రమాస్తుల కేసులో నమోదైన కేసులు రాజకీయంగా తీవ్ర వివాదాలకు కారణం కాగా, అధికారాన్ని చేపట్టిన తర్వాత అదానీతో చేసుకున్న ఒప్పందాలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కమిషన్లకు ఆశపడి చేసుకున్నారంటూ వైసీపీ అధినేత పై విమర్శల అధికార పార్టీ దాడి చేస్తుంది. దీంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చుట్టూ వివాదాల ముసురుకుంటూ ఉండటం ఆ పార్టీ నేతలకు ఆందోళన కలిగిస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పుడు అక్రమాస్తుల కేసులో అరెస్టై జైలుకు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ ఆ కేసులు కోసం కోర్టులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. తాజాగా అధికారంలోకి వచ్చాక అదానీతో వివిధ పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై భేటీ కావడం, సోలార్ విద్యుత్ కొనుగోళ్ల కోసం చేసుకున్న ఒప్పందాలు లాంటి అంశాలపై తాజాగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు అధికారం కోల్పోయినప్పుడు జగన్ చుట్టూ ముసురుకుంటున్న వివాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పార్టీ శ్రేణులు. ఈ నేపథ్యంలోనే తనపై వస్తున్న వివాదాలపై తీవ్రంగా ఖండిస్తున్నారు వైఎస్ జగన్. విద్యుత్ ఒప్పందాలకు సంబంధించిన అంశంలో కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది తప్ప, అదానీ సంస్థతో లేదా ప్రైవేట్ సంస్థతో కాదని వైసీపీ అధినేత తేల్చి చెబుతున్నారు. ఇదే అంశంపై వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేస్తుందని సెకితో మాత్రమేనని ప్రైవేట్ సంస్థతో కాదని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెకితో రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగిందన్నారు. థర్డ్ పార్టీతో ఎక్కడ ఒప్పందం చేసుకోలేదన్నారు జగన్ మోహన్ రెడ్డి. ఇక్కడ దళారులు ఎవరున్నారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అవినీతికి

అవకాశం లేకుండా తాము ఒప్పందం చేసుకున్నామని, అయినప్పటికీ తనపై తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎక్కువ రేట్లకు విద్యుత్ కొనుగోలుకు గత ప్రభుత్వం ఒప్పందాలు చేసిందని, తాము ఎక్కడ ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా చూశామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తినకుండా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. తాము కొనుగోలు చేశామని, కానీ ఇప్పుడు విమర్శలు చేస్తున్న వాళ్లంతా అదే ప్రైవేట్ సంస్థతో తమ ఒప్పందాలు చేసుకున్నారని జగన్ గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థను కాదని ఒప్పందాలు చేసుకున్నారు. కాబట్టి ఈరోజు పరిస్థితి ఇలా వచ్చిందని జగన్ మండిపడ్డారు. విద్యుత్ ఒప్పందాలపై వాస్తవాలను పక్కనపెట్టి అసత్యాలు ప్రచారం చేస్తూ వ్యక్తిగత ఆరోపణలకు పాల్పడుతున్నారని జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎవరైతే తనపై విమర్శలు చేస్తున్నారో వారు తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయకపోతే విద్యుత్ ఒప్పందాలకు సంబంధించిన అంశాలపైన రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపైన ఆరోపణలు చేస్తున్న వారిపై 100 కోట్ల రూపాయల పరువు నష్టం దావా వేస్తానని వైఎస్ జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఒకవైపు సోషల్ మీడియా కేసులు పార్టీ నేతలను కార్యకర్తలను ఆందోళనలోకి గురిచేస్తుంది.

మిగతా 3లో..

మహారాష్ట్ర సీఎంగా తెరమీదకు కొత్తపేరు

మురళీధర్ మోహెూల్ ఎవరు?

టీ మీడియా, నవంబర్ 30,ముంబై:

మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం%ా% షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవకాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం హాట్ టాపిక్ గా మారింది.

దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి

మురళీధర్ మోహెూల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగానాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహెూల్ స్పందించారు.. %శ% (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారేశారు.

"సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు.. 'బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్థరహితం." అంటూ మురళీధర్ మోహెూల్ క్లారిటీ ఇచ్చారు .కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది. బీజేపీ 132 సీట్లు గెలుచుకోగా, దాని మిత్రపక్షాలు %-% ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి.

మహా వికాస్ అఘాడి కూటమి ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది.. శివసేన 20 సీట్లు, కాంగ్రెస్ 16, శరద్ పవార్ వర్గం10 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి. చారిత్రాత్మకమైన ఫలితాన్ని పొందినప్పటికీ, ఓట్ల లెక్కింపు ముగిసిన ఏడు రోజుల తర్వాత మహాయుతి కూటమి ముఖ్యమంత్రిపై నిర్ణయం తీసుకోలేదు. ఏక్‌నాథ్ షిండేను నియమించేందుకు బీజేపీ విముఖత చూపడంతో ఆయన అసంతృప్తితో ఉన్నారని ఊహాగానాలు వ్యక్తమవుతున్నారు.

మిగతా 3లో..

అమెరికాలో ప్రాణాలు కోల్పోయిన మరో తెలుగు విద్యార్థి

షికాగోలో కాల్చి చంపిన దుండగులు

టి మీడియా, నవంబరు 30, ఖమ్మం:

అమెరికాలో భారతీయులపై దారుణాలు ఆగడంలేదు. కోటి ఆశలతో అడుగుపెట్టిన నవ యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అమెరికాలో రోజు రోజుకీ గన్ కల్చర్ పెరిగిపోతోంది. తాజాగా దుండగులు చేతిలో మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. ఖమ్మం రూరల్ ప్రాంతానికి చెందిన సాయితేజ దారుణ హత్యకు గురయ్యాడు. రూరల్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు, వాణి దంపతుల కుమారుడు సాయితేజ 4 నెలల క్రితం ఎమ్మెస్ చదవడానికి అమెరికా వెళ్లారు. చదువుతోపాటు షాపింగ్ మాల్‌లో స్టోర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. భారత కాలమాన ప్రకారం శుక్రవారం(నవంబర్ 29) రాత్రి ఒంటిగంట ప్రాంతంలో సాయితేజపై ఇద్దరూ గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి క్యాష్ కౌంటర్‌లోని నగదుతో పారిపోయారు. దుండగులు కాల్పుల్లో నుకారపు సాయితేజ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చదువుకుంటూ చికాగోలో స్టోర్‌లో సాయితేజ పని చేస్తున్నారు. తల్లిదండ్రులకు భారంగా కాకుండా ఉండాలనుకున్నాడు. ఇంతలోనే అనుకోని ఘటనతో ఆ కుటుంబం తల్లిడిల్లిపోతోంది. కోటేశ్వర రావు, వాణి దంపతులకు

ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. అమ్మాయి రెండు సంవత్సరాల క్రితం అమెరికా వెళ్లింది. యూఎస్‌లోనే ఉన్నత చదువులు చదువుతోంది. 4 నెలల క్రితం కుమారుడు సాయితేజను సైతం ఉన్నత చదువుల కోసం పంపించారు. అయితే ఒక్క కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. బందువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తేజ నివాసానికి చేరుకుని తల్లి తండ్రులను ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురాం రెడ్డి ఫోన్ లో కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

టి మీడియా, నవంబరు 30, తల్లాడ

రైతు భరోసా రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తల్లాడలో విలేకరులతో మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ముగింపునకు వచ్చిన రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం హేయమైన చర్య అన్నారు. సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమఅయితే రైతులకు పెట్టుబడికి వెసులుబాటు కలుగుతుందన్నారు. సీజన్ తర్వాత వేస్తే ఏం లాభం అని ప్రశ్నించారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. రైతు సంఘం నాయకులు రమేష్ మాట్లాడుతూ.. యాసంగి సీజన్‌లో డిఎపి ధరలు విపరీతంగా పెరగడంతో అన్నదాతలపై భారం అధికమైందన్నారు. ధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ వాగ్దానం మేరకు పత్తి, మొక్కజొన్నలకు, కనీస మద్దతు ధర వర్తింపజేయాలని, దొడ్డు బియ్యానికి రూ.500 బోనస్ వర్తింపజేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు అరికట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ

- ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం
- వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో :

రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగు చూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, పి డి ఎస్ యు నాయకులు గణేష్ వెంకటేష్ మండిపడ్డారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బందులో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బందు చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా,920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రి పాలైనరన్నారు.

రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని,పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించ కుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న నాయక్, నీలోత్పల్ ,భరత్ , మోహన్, శ్రీకాంత్, ఆంజనేయులు కార్తీక్, హరీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.

ట్యూషన్ మాస్టర్ నుంచి టీజీపీఎస్సీ చైర్మన్ దాకా..

- అంచెలంచెలుగా సాగిన బుర్రా వెంకటేశం జర్నీ

టి మీడియా, నవంబరు 30, హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో డిసెంబర్ 2న బుర్రా వెంకటేశం టీజీపీఎస్సీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత చైర్మన్ మహేందర్ రెడ్డి పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. బుర్రా వెంకటేశంకు ఇంకా నాలుగేళ్ల పదవీ కాలం ఉండగానే వీఆర్ఎస్ తీసుకున్నారు. 2030 వరకు ఆయన టీజీపీఎస్సీ చైర్మన్‌గా కొనసాగనున్నారు. ప్రభుత్వం మొదటి నుంచి పూర్తి స్థాయి ఆరేళ్ల చైర్మన్‌ను నియమించాలని అనుకుంది. ఈ క్రమంలోనే బుర్రా వెంకటేశంను ఎంపిక చేసింది.ఐఏఎస్ సీనియర్ అధికారి అయిన బుర్రా వెంకటేశం జనగాం జిల్లా ఓబుల్ కేశవాపురానికి చెందిన వ్యక్తి. వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలోనే పదో తరగతి పూర్తి చేసిన వెంకటేశం ఇంటర్ మీడియట్ కోసం హైదరాబాద్ వచ్చారు. ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చేస్తూ.. పేక్‌పేట్ పరిధిలో హోమ్ ట్యూషన్స్ చెబుతూనే విద్యా బోధన సాగించారు. 1990 లో మొదటి అటెంప్ట్ లోనే సివిల్స్ రాసి సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించారు. 1995లో మరోసారి సివిల్స్ రాసి జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు సాధించారు. 1996లో ఆదిలాబాద్ జిల్లా ట్రైన్ అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభమైంది. ఉమ్మడి ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో వివిధ జిల్లాలకు కలెక్టర్‌గా పని చేసిన బుర్రా వెంకటేశం.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులయ్యారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పని చేసిన వెంకటేశం, ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా, రాష్ట్ర గవర్నర్‌కు ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహస్తున్నారు.పుస్తకాలు, సాంగ్స్ కూడా బుర్రా వెంకటేశం రాశారు. ఆయన రాసిన సెల్ఫీ ఆఫ్ సక్సెస్ ఇంగ్లీష్ పుస్తకం, గెలుపు పిలుపు వంటివి ప్రాచుర్యం పొందినవి. బతుకమ్మ తోపాటు తల్లిదండ్రుల గొప్పతనాన్ని వివరించే "అమ్మగీసిన బొమ్మను నేను" అనే అద్భుతమైన పాటలు రాశారు. అంచెలంచెలగా ఎదిగి నిత్యకృషివలుడిగా పేరుపొందారు. ఆయన టీజీపీఎస్సీ చైర్మన్ గా ఎంపిక కావడంతో విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టీ మీడియా, నవంబర్ 30, అశ్వరావుపేట:

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మధ్యాహ్నం అశ్వారావుపేట సీపీఐ పార్టీ ఆఫీస్(సయ్యద్ మియాజానీ భవన్) లో జరిగిన పట్టణ ఏఐటీయూసీ ముఖ్యనాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను కార్పొరేట్ బహుళ జాతి ఇన్సూరెన్స్ కంపెనీలకు ధారాదత్తం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను పోరాటాల ద్వారా తిప్పి కొడతామని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముప్పై లక్షల మంది భావన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఇప్పుడు అమలు చేస్తున్న పథకాలను కాపాడుకుంటూ మరిన్ని సంక్షేమ పథకాలను సాధించటానికి నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు.ప్రైవేటీకరణ ప్రయత్నాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత 3 నెలలుగా సంక్షేమ బోర్డు పథకాలకు ధరకాస్తు చేయనీయకుండ మీసేవ పోర్టల్ ఆప్షన్ బంద్ చేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది అని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న భావన నిర్మాణ కార్మికులను ఏకం చేసేందుకు,కార్మికులను పోరాటాలకు సిద్ధం చేసేందుకు డిసెంబర్ 4,5 తేదీలలో చ్చంద్ర రాజేశ్వరరావు భావన పాల్వంచ నందు జరిగే భావన నిర్మాణ కార్మికుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ,ఏఐటీయూసీ నాయకులు జలాల్,దోమల అనిల్,అబ్బాస్,జక్కం బలరాం, ఎస్ కె రిజ్వానా,విజయ్ కాంత్ పాల్గొన్నారు.

న్యాయవిద్య కోర్స్ లు అందుబాటులోకి రావడం శుభపరిణామం

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ప్రజలకు న్యాయ విద్యా కళాశాల అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణా గార్డెన్స్ లో ఎస్.డీ.ఎం లా కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా విద్యాపరిగా పేరు గడించి కేజీ టూ పీజీ స్థాయి వరకు విద్యాలయాలు, కళాశాలలు ఉన్నాయని, 2024వ విద్యా సంవత్సరం వనపర్తి జిల్లాలో ఎస్.డీ.ఎం లా కళాశాలు కోర్సులు ప్రారంభం అవ్వడం శుభపరిణామం అన్నారు.దూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించే తిప్పలు తప్పావన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి సువర్ణ భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ,ఎస్.డీ.ఎం (లా) న్యాయ కళాశాల యాజమాన్యం, ప్రొఫెసార్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు కరకపల్లి సతీమణి మృతి

- నివాళ్లు అర్పించిన నాయకులు

టీ మీడియా, నవంబర్ 30,కారేపల్లి :

సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు ప్రజానాట్యమండలి మండల బాధ్యులు కారేపల్లికి చెందిన కరకపల్లి రాయమల్లు సతీమణి మంగ(బిస్మిల్లా) (60)శనివారం మృతి చెందింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంగ పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆమె మృత దేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిర్వహించే ప్రతి కార్యక్రమాలకు జంటగా కలిసే వచ్చేవారన్నారు. భర్తకు చేదోడువాదోడుగా ఉండేవారన్నారు. భర్త ప్రజానాట్యమండలి కార్యక్రమాలను నిర్వహిస్తుంటే వెన్నుదన్నుగా నిలిచేవారని కొనియాడారు. మంగ మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. కరకపల్లి రాయమల్లుకు, కుమార్తె రాధ కు నాయకులు సానుభూతి తెలిపారు. నివాళు అర్పించిన వారిలో మండల నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, బాదావత్ శ్రీనివాస్, అన్నారపు కృష్ణ, పాసిని నాగేశ్వరరావు, ముక్కా సీతారాములు, ఇల్లంగి పిచ్చయ్య, షేక్ బందేలి, తొగర రమేష్, చెవుల లక్ష్మీనారాయణ, న్యాయవాధి సుడిగాలి వెంకటనరసయ్య, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, బానోత్ భారతి తదితరులు ఉన్నారు.

ఈటెల ఆధ్వర్యంలో బీజేపీలో చేరిక

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణానికి చెందిన 2009 తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు బీఆర్ఎస్ వనపర్తి జిల్లా బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించిన ఉందెకోటి ఆంజనేయులు బీఆర్ఎస్ పార్టీలో ఆత్మగౌరవం చంపుకొని పనిచేయలేక, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై దేశం కోసం ప్రజల కోసం సేవ చేయాలనీ నిర్ణయించుకొని ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆధ్వర్యంలో శినివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చీతుల మీదుగా బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. డాక్యుమెంట్ రైటర్ నాగరాజు కూడా ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఉందెకోటి ఆంజనేయులు తన కౌసల్య ను గత మున్సిపల్ ఎన్నికలలో 23 వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.మాధవ రెడ్డి, ఏ.రామన్ గౌడ్ లు పాల్గొన్నారు.

రైతు పండుగకు పోటెత్తిన మక్తల్ రైతులు

- ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి

టీ మీడియా, నవంబర్ 30, మక్తల్ :

మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండుగకు బయలుదేరిన మక్తల్ నియోజకవర్గ రైతులు, బస్సులను జెండా ఊపి ప్రారంభించి, మక్తల్ నియోజకవర్గం రైతులతో బస్సులో బయలుదేరిన శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి గారు మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మరియు నియోజకవర్గ ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ సోదరుడు మురళి(42)గుండె పోటుతో మృతి చెందాడు.విషయం తెలుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి శనివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ నివాసంలో మృతుడు మురళి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ సోదరుడు మురళి(42) హఠాత్మరణం చెందడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుపండుగ సభ కాదు రైతులకు బెదిరింపు సభ

- సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో :

రైతుపండుగ పేరుతో కొడంగల్ లో భూములు ఇవ్వకుండా గిరిజన రైతులు ఎదురు తిరిగినందుకు రాష్ట్రంలోని రైతులను బెదిరించేందుకు ఈ సభ పెట్టినట్లుంది. మీరు ఇవ్వకున్నా నేను గుంజుకోవడం ఖాయం అని రేవంత్ బహిరంగంగా బెదిరించినట్లుంది. పాలమూరు మీద ప్రేమ ఉంటే ఏడాది కాలాన్ని ఎందుకు హారతి కర్పూరంలా కరిగించావు.ఏడాదిగా రేవంత్ కు పాలమూరు మీద ధ్యాసనే లేదు . రేవంత్ జరుపుతున్న సంబరాలు చూసి ప్రజలు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు. నిజంగానే నీకు చిత్తశుద్ధి ఉంటే నిమిష, నిమిషం కృష్ణానీళ్లను ఒడిసిపట్టి ఉండేవాడివి . అది లేకనే ఈ ఏడాది కృష్ణా నీళ్లను అవకాశం ఉన్నా వాడుకోలేక సముద్రం పాలు చేశావు. పాలమూరు తపన, పాలమూరు ధ్యాస, పాలమూరు వేదన ఎక్కడా నీలో ప్రజలకు కనిపించలేదు .రేవంత్ సీఎం అయ్యాక ఏడాది పాలనలో పాలమూరు జిల్లాలో తట్టెడు మట్టి ఎత్తింది లేదు. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పాలన . పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు పచ్చబడింది.ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలమూరు మళ్లీ వెనకబడింది .పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పడావుపెట్టి ఏడాది కావస్తుంది. వట్టెం పంప్ హౌస్ మునిగితే ఇప్పటివరకు ఒక్క మంత్రి ఇటువైపు కన్నెత్తి చూడలేదు. నేను పాలమూరు బిడ్డను, నాకు బాధ్యత ఉంది అంటూ రేవంత్ ఆహంకరించడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ కు పాలమూరు బాధ తెల్వదు, సీఎంగా బాధ్యత కూడా లేదు.

రైతుపండగ పేరుతో వందల కోట్లు దుర్వినియోగం చేశారు. ఆర్టీసీ బస్సులను మళ్లించి ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేశారు. కార్తీక మాసం శ్రీశైలం వెళ్లే భక్తులు బస్సులు లేక బస్టాండ్లలో అవస్థలు పెట్టారు .ఇప్పటికైనా రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ 10 శాతం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి .పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కోసం సరిగ్గా ఏడాది సమయం కష్టపడితే జిల్లాలో అదనంగా మరో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సభ సాక్షిగా రేవంత్ ఒప్పుకున్నాడు.కాంగ్రెస్ కుట్రలను చేధించి కేసీఆర్ పాలమూరు ఎత్తిపోతల పనులను పూర్తి చేశారు.మిగిలి పోయిన పనులను పూర్తి చేసి రిజర్వాయర్లను నీటితో నింపాలి.పాలమూరు సభలో రేవంత్ ప్రసంగం ఆత్మస్తుతి, పరనిందలా పాలమూరు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం సాగింది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు.

సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో 30వ వార్డు లోని జంగిడిపురం బ్లూసమ్స్ ప్లే వే స్కూల్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ 30 వ వార్డ్ కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలలో ఉన్న సృజనాత్మక శక్తి నీ వెలికి తీయడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఉపయోగ పడతాయని నేటి బాల బాలికలు రేపటి భారతదేశ శస్త్రవేత్తలుగా ఎదుగుతారని అలాంటి స్ఫూర్తి తో విద్యార్థులు ముందుకు వెళ్లాలని కొనియాడారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగ స్టాల్స్ నూతన ప్రయత్నాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులను మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహీమ్, ఉన్నీస బేగం, అనురాధ, సుధాకర్, అధ్యాపకులు తల్లి తండ్రులు ఉపాధ్యాని ఉపాధ్యాయులు పోల్గొన్నారు.

సంతాపం తెలిపిన జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూటీ :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 13 వ వార్డు లో రిటైర్డ్ వీఆర్ఓ సత్యనారాయన రావు మృతదేహం పై పూల మాలలు వేసి సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో పత్తి వ్యాపారులకు నోటీసు

- కాంటాల స్వాధీనం

టీ మీడియా, నవంబర్ 30,కారేపల్లి :

కారేపల్లి మండలంలో లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు ఇల్లందు మార్కెట్ కమిటీ అధికారులు శనివారం నోటీలు జారీ చేయటంతో పాటు వారి వద్ద ఉన్న కాంటాలను స్వాధీనం చేసుకున్నారు. ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బీ.రాంబాబు పత్తి వ్యాపారస్తులతో సమావేశమై వ్యాపారులు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్‌కు దరఖాస్తులు చేసుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు. అయినా లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తుండగా మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు చేశారు. కారేపల్లి మండలంలో 10 మంది వ్యాపారులకు నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈదాడులలో మార్కెట్‌కమిటీ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, లక్షయ్య, మధు, హరికృష్ణ, మోహన్‌రావు, రంజిత్, చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా సిపిని కలిసిన ప్రొబిషనరీ ఎస్ఐలు

టీ మీడియా,సెప్టెంబర్ 30, సిద్దిపేట క్రైమ్:

శిక్షణ పూర్తి చేసుకుని నూతనంగా సిద్దిపేట జిల్లాకు వచ్చిన 5 మంది ప్రొబిషనరీ ఎస్ఐలు శనివారం మర్యాదపూర్వకంగా సిపిని కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్ మాట్లాడుతూ ఎస్ఐ ఉద్యోగం సాధించి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చినందుకు అభినందించారు.ప్రొబిషనరీ ఎస్ఐలకు ఒక నెల రోజుల శిక్షణ గురించి దుబ్బాక,అక్కన్నపేట, దౌల్తాబాద్,మద్దూర్,జగదేవపూర్ పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగిందన్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని,నీతి నిజాయితీగా విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు.అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐలు కే.మానస,పి.రేణుక,వీ.నవీన్,బి.సౌజన్య,ఏ.సమత పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజాపాలన కళాయాత్ర...

టీ మీడియా,సెప్టెంబర్ 30, ముదిగొండ

కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కాల్వకట్ల జాన్ బృందం ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండలం లోని ముదిగొండ, గోకినేపల్లి, మేడేపల్లి తదితర గ్రామాలలో ఆరు గ్యారెంటీలపై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పెంచిన మెస్ చార్జీల గురించి, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల వైద్య సహాయం గురించి తదితర పథకాల గురించి ప్రజలకు మాట పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, బంక భద్రయ్య, మాచర్ల కృష్ణ, పీడియాల లక్ష్మయ్య, కోంద్రు జ్యోతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి- ఏఐపీకేఎంఎస్

- తహసీల్దార్‌కు వినతి

టీ మీడియా, నవంబర్ 30,కారేపల్లి :

కాంగ్రెసు ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనేఅమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ హామీలు, వ్యవసాయకార్మికుల సమస్యలపై తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పీకేఎంఎస్ నేత హనుమంతరావు మాట్లాడుతూ ఆరుగ్యారంటీలు అరకొర అమలు చేసి ఎన్నికల హామీ అమలు చేసినట్లు ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500 అమలు కావటం లేదన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయకార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. వ్యవసాయకార్మికుల సమస్యలపై ఈనెల 2న ఖమ్మంలో జరుగు ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐపీకేఎస్ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు గుగులోతు తేజ నాయక్, మండలం నాయకులు వేములపల్లి వీరన్న, రావుల నాగేశ్వరరావు, వడ్డే వెంకటేశ్వర్లు, ధరావత్ సక్రు నాయక్, కోయల శ్రీనివాసరావు, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సివిల్ కానిస్టేబుల్‌లకు నియామక ఉత్తర్వులు అందజేత

- నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

టీ మీడియా,నవంబర్ 30,గోదావరిఖని :

పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి సూచించారు.రామగుండము పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ%ా%. రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మంది ఇందులో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు, అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళు ,156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్లు,వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు కమీషనరేట్ కు రావడం జరిగిందని శనివారం నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ

పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ,నిబద్ధత తో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్ కు,తెలంగాణ పోలీస్ కు,రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఎ ఆర్ ఏసీపీ సుందర్ రావు,ఎఓ అశోక్ కుమార్,ఆర్ఐ లు దామోదర్,మల్లేశం, వామన మూర్తి,శ్రీనివాస్, సూపరిండెంట్ల ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య,ఇన్స్పెక్టర్ లు,ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి జన్మదిన వేడుకలు

టీ మీడియా, నవంబర్ 30, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి 67వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గాండ్ల సమ్మయ్య, మాజీ ఎంపిపి మహంకాళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సుమారు 50 మంది పేద మహిళలకి చీరల పంపిణీ చేశారు. అలాగే రెండో వార్డ్ జ్యోతి నగర్ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో 100 మొక్కలు నాటారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ బడుగు బలహీనర్గాల ఆశా జ్యోతి,పేదల పెన్నిధి అయినా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘం నాయకులకు ఘన సన్మానం

టీ మీడియా, నవంబర్ 30,మంచిర్యాల

శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ ఆఫీస్ నందు శంకర్ రావు కి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అలాగే గరికస్వామి కి కేంద్ర కమిటీ నాయకులు మరియు ల్యాగల శ్రీనివాస్ కి డిప్యూటీ సెక్రటరీ కి ఆర్కే ఎన్ టి మైన్ ఫీట్ కమిటీ మెదరి మహేందర్‌లి ఫిట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో వారికి సన్మానం చేయడమైనది ఈ సన్మానంలో అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీ తిరుపతి ,బి సురేష్ ,ఆలీ,అనిల్ ,బొడ్డు తిరుపతి ,అజయ్ కుమార్ ,భాస్కర్ పాల్గొనడం జరిగింది.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

- డాక్టర్ యం.సాయి కిషోర్

టీ.మీడియా,నవంబర్30.,చింతూరు:

ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని స్థానిక చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ సాయి కిషోర్ సూచించారు. కళాశాల విద్య డైరెక్టరేట్ వారి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, జాతీయ సేవా విభాగం, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సు లో సాయి కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశాభివృద్ధికి ఆరోగ్యకరమైన సమాజం ఎంతో అవసరమన్నారు. ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడంలో యువత పాత్ర కీలకమన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు,అవగాహనతో మాత్రమే ఎయిడ్స్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులను అరికట్టవచ్చన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ %డ% ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో ఎయిడ్స్ పట్ల సామజిక స్పృహ కల్పించడం ద్వారా సమాజంలో ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. రసాయనిక శాస్త్ర విభాగాధిపతి కె. శకుంతల మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు సమాజాన్ని మేల్కొల్పడానికి దోహద పడతాయన్నారు. ఎయిడ్స్ వ్యాధి అవగాహన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తృత్వం, పెయింటింగ్, రంగోలి, పోస్టర్ మేకింగ్, ఫేస్ పెయింటింగ్ పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు,మెమెంటోలు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్.సాయి కిషోర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకటరావు,జి. హారతి, కె. శైలజ, కె. శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, ఎన్. రమేష్, పి. సుభద్ర, బి. సంగంనాయుడు, వి. శీనయ్య తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఐన్‌టీయుసి ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమం

టీ మీడియా, నవంబర్ 30,మంచిర్యాల బ్యూరో :

మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి సింగరేణి కాలరీస్ కంపెనీ లో వారు ఇన్ని రోజులు పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులకు ఐ ఎన్ టీ యు సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కేంద్రకమిటీ సభ్యులు ల్యాగల శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ మహేందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ తిరుపతి,మరియు నాయకులు గట్టు రాజు,సురేష్,రవి,భాస్కర్,బి,తిరుపతి,ప్రశాంత్, వాలి, సుభాన్ పాషా,మధుకర్,పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అలాగే వారికి వారి పిల్లలకు కుటుంబంలోని వారి అందరికీ ఇన్ని రోజులు పనిచేసి కుటుంబాన్ని పోషించిన మీ నాన్న గారిని ఇక నుండి మీరు అందరూ చంటి పిల్లాడిలా చూసు కోవాలి అని ఎటువంటి ఇబ్బందులు గురిచేయకుండ తల్లి తండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఫిట్ సెక్రటరీ మహేందర్ పదవి విరమణ పొందిన కార్మికుల కుటుంబాలకు చెప్పారు

పదవి విరమణ కార్యక్రమం

టీ మీడియా, నవంబర్ 30,మంచిర్యాల బ్యూరో :

మంచిర్యాల జిల్లా లో ఉన్నటువంటి సింగరేణి కాలరీస్ కంపెనీ లో వారు ఇన్ని రోజులు పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులకు అధికారుల ఆధ్యర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గని మేనేజర్ స్వామి రాజు ,గని రక్షణ అధికారి కొట్టే రమేష్,వెల్ఫేర్ ఆఫీసర్ పాళ్, శ్రీకాంత్, మనిదీప్,శివ, సీనియర్ మైనింగ్ సర్దార్ అక్రమ్ పాషా ,మరియు తోటి కార్మికులు నరేష్,ప్రదీప్,రవి,తిరుపతి, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అలాగే వారికి వారి పిల్లలకు కుటుంబంలోని వారి అందరికీ ఇన్ని రోజులు పనిచేసి కుటుంబాన్ని పోషించిన మీ నాన్న గారిని ఇక నుండి మీరు అందరూ చంటి పిల్లాడిలా చూసు కోవాలి అని ఎటువంటి ఇబ్బందులు గురిచేయకుండ తల్లి తండ్రులను జాగ్ర%ఎ%త్తగా చూసుకోవాలని అధికారులు పదవి విరమణ పొందిన కార్మికుల కుటుంబాలకు చెప్పారు.

అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌ల జోరు..

- గ్లోబల్ మార్కెట్‌లో పెరిగిన భారత్ వాటా!

టీ మీడియా, నవంబర్ 30,ఢిల్లీ:

భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు.తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ %ఖూ% డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు.ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు.ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌పాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ %ఖూఖవీ% విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా %ఱ=ఉ%, ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

ఎలాంటి విచారణకైనా రెడీ..

- ఉరికంభం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నా
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

టీ మీడియా, నవంబర్ 30,హైదరాబాద్ :

తన హయాంలో గురుకులాల్లో తప్పు చేశానని తేలితే జైలుకు వెళ్ళడానికి సిద్ధం.. ఉరికంభం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందన్న కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు.ఆకునూరి మురళీ విద్యా కమీషన్ చైర్మన్ కాకముందు ఒకలా ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారు. ఆకునూరి మురళీ ఫుడ్ పాయిజన్‌పై ఎందుకు మాట్లాడటం లేదు. సంవత్సరం నుండి తెలంగాణలో విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేరు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చనిపోతున్నారు. రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. గురుకుల విద్యార్థులు రోడ్ ఎక్కుతున్నారు. ఒకే జిల్లాలో మూడు సార్లు గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారు. 28 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.గురుకులాల్లో పని చేస్తున్న టీచర్లకు ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదు. కేటీఆర్ గురుకుల బాటకు పిలుపునిచ్చారు. గురుకులాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి రిపోర్ట్ ఇస్తాము. గురుకుల బాట పిలుపుతో కాంగ్రెస్ పార్టీకి భయం పుట్టింది. సీఎం రేవంత్ రెడ్డికి విద్యాశాఖపై అవగాహన లేదు. మతిస్థిమితం లేని మంత్రులతో నాపై రేవంత్ రెడ్డి మాట్లాడిస్తున్నారు. కొండా సురేఖను తెలంగాణ సమాజం తిరస్కరించింది. కొండా సురేఖకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదని ఆర్ఎస్పీ చెప్పారు.నేను ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుకుని ఐపీఎస్ అయ్యాను. దేశ రక్షణ కోసం పనిచేశాను. ఏడు సంవత్సరాల సర్వీసును వదిలి రాజకీయాల్లోకి వచ్చాను. పోలీస్ యూనిఫార్మ్ పక్కన పెట్టి గురుకులాల సెక్రటరీగా తొమ్మిది సంవత్సరాలు పనిచేశాను. గురుకులాలపై రేవంత్ రెడ్డికి, మంత్రులకు

ఉద్యోగ విరమణ ఏఈవోకు సన్మానం

టీ మీడియా, నవంబర్ 30,కారేపల్లి :

ఉద్యోగ విరమణ చేస్తున్న మండల విస్తరణాధికారి పీ.ప్రకాశంను అధికారులు, ప్రజాప్రతినిధులు, విత్తన ఎరువుల యజమానులు, సన్మానించారు. శనివారం రొట్టమాకురేవు రైతు వేధికలో నిర్వహించిన రైతు పండుగ సందర్భంగా ఏఈవోను శాలవలతో సన్మానించారు. ఈసందర్భంగా ఏవో బీ.అశోక్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్‌లు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 13 ఏండ్లు సర్వీసు చేసి రైతుల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. ఏఈవో సన్మానించిన వారిలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, డేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, వ్యాపారస్తులు సురేందర్ మణియర్, గుగులోతు మోహన్, భాగం నాగేశ్వరావు, అజ్మీరా నరేన్, రైతులు దారావత్ భద్రునాయక్, బానోత్ రంజీత్, బానోత్ రాములు,ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమికి అసలైన కారణాలు ఏంటి..

కాకుండా పోవని చెబుతూనే.. పార్టీ యంత్రాంగం స్థానిక సమస్యలను గుర్తించాలని సూచించారు. "మనం ఎన్నికల్లో ఓడిపోయి ఉండవచ్చు, కానీ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు ఈ దేశానికి మండుతున్న సమస్యలని చెప్పడంలో సందేహం లేదు. కుల గణన కూడా నేడు ఒక ముఖ్యమైన అంశం. రాజ్యాంగం, సామాజిక న్యాయం, సామరస్యం వంటి అంశాలు ప్రజల సమస్యలు. అయితే ఎన్నికల రాష్ట్రాలలో ముఖ్యమైన స్థానిక సమస్యలను మనం మరచిపోవాలని దీని అర్థం కాదు. స్థానిక సమస్యలను వివరంగా అర్థం చేసుకోవడం, వాటి చుట్టూ ఒక నిర్దిష్ట ప్రచార వ్యూహాన్ని రూపొందించడం కూడా చాలా ముఖ్యం" అంటూ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. జాతీయ సమస్యలు, జాతీయ నాయకుల ప్రాతిపదికన మీరు ఎంతకాలం రాష్ట్రాల ఎన్నికలలో పోటీ చేస్తారు? అంటూ ఆయన ప్రశ్నించారు.

ఇంకా చాలా ఉన్నాయి

కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలనలో గుర్తించినవాటిలో ఇంకా చాలా అంశాలున్నాయి. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించాలన్నది అందులో ఒకటి. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక చివరి క్షణం వరకు జరుగుతూనే ఉంటుంది. ప్రత్యర్థులు చాలా ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రచార రంగంలోకి దిగి దూసుకెళ్తుంటే, నామినేషన్ల దాఖలు చేయడానికి చివరి తేదీ నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన సందర్భాలున్నాయి. ఇవి కూడా పార్టీ ఓటమికి కారణాలుగా అధిష్టానం భావిస్తోంది. పాత విధానాలకు స్వస్తి చెప్పి, ప్రత్యర్థుల కదలికలు, వ్యూహాలను అర్థం గమనిస్తూ సమయానుకూలంగా ప్రతివ్యూహాలతో రంగంలోకి దిగాలని ఖర్గే సూచించారు. "దేశంలో ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. మణిపూర్ నుండి సంభాల్ వరకు చాలా తీవ్రమైన సమస్య ఉంది. బీజేపీ తన వైఫల్యాల నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకు వివిధ మాధ్యమాల ద్వారా అనేక మతపరమైన సమస్యలను ప్రసారం చేయడానికి ప్రయత్నిస్తోంది" అని ఖర్గే తన ప్రసంగంలో పేర్కొన్నారు. "లోక్‌సభ ఎన్నికలలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించిన తర్వాత, శాసనసభ ఎన్నికలలో మనకు ఎదురుదెబ్బ తగిలింది. అందుకే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఓటమిని చూసి నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. అట్టడుగున ఉన్న బూత్ స్థాయి నుంచి, బ్లాక్, జిల్లా, రాష్ట్రం, ఏఐసీసీ వరకు కొత్త సంకల్పంతో కాలానుగుణంగా మార్పు తీసుకురావాలి. ప్రస్తుత సవాళ్లను అధిగమించి ముందుకు సాగాలి" అంటూ ఖర్గే ప్రసంగాన్ని ముగించారు.

మహారాష్ట్ర సీఎంగా..

వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే-పాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.. అయితే.. ఫడ్నవీస్ సీఎంగా ఉంటారని.. డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్ ఉంటారంటూ పేర్కొంటున్నారు.. దీనిపై క్లారిటీ రావాలంటే మరో మూడు రోజులు ఆగాల్సిందే..

ఆర్థిక వివాదాల్లో

ఇక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను సైతం రాష్ట్రంలో కేసులు వెంటాడుతున్నాయి. ఒక్కొక్కరిపై ఇప్పటివరకు పదుల సంఖ్యలో కేసులు నమోదవుతున్న వేళ తాజాగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఎఫ్‌బీఐ కేసు నమోదు చేస్తుందనే ప్రచారాన్ని ఆ పార్టీ నేతలు మరింత ఆందోళనకి గురిచేస్తుంది. అయితే అదానీ ముడుపులు ఇచ్చారనే దానిపై ప్రచారం జోరుగా జరుగుతుండటంతో, ప్రస్తుతం ఆ పార్టీ నేతలను మరింత కలవరపాటుకు గురిచేస్తోంది. జగన్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం తప్పయితే రద్దు చేయొచ్చు కదా..! అయినా ఆ ఒప్పందాలను రద్దు చేయకుండా అసత్యాలు ఎందుకు ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం కార్యకర్తలపైన నేతలపైన వరుసగా కేసులు నమోదవుతున్న తరుణంలో తాజాగా జగన్‌పైన సైతం కేసులు నమోదైతే పరిస్థితి ఏంటన్న ఆందోళన ఆ పార్టీ నేతలను వెంటాడుతుంది. చూడాలి మరి ఈ వ్యవహారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై వస్తున్న విమర్శలు విషయంలో ఏ రకంగా వైసీపీ ముందుకు వెళ్తుందో..!

రైతును ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- రుణ మాఫీ, 500 బోనస్ వారికి మేలు : నీరజాప్రభాకర్

టీ మీడియా, నవంబర్ 30,కల్లూరు

రైతును ఆర్థికంగా బలపరచడం కోసమే రైతు సంక్షేమ పథకాలు చేపట్టి, వారిని ఆనందపరచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఏఎంసీ చైర్‌పర్సన్ బాగా నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు అన్నారు. శనివారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులపాటు రైతు పండుగ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ, పంట బోనస్ వస్తుందో రాదు అని అయోమయంలో ఉన్న రైతులకు ధాన్యం కాటా చేసిన 48 గంటల్లోనే ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా వేయడంతో రైతు ముఖంలో ఆనందం కనిపించిందన్నారు. రైతు మేములో ఆనందంతోపాటు అందరికీ అన్నం పెట్టే రైతన్న ఆర్థికంగా బలపడడమే కాంగ్రెస్ .పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఏఎంసీ కార్యదర్శి అజ్మీర పంతులు స్వామి, భాగం ప్రభాకర్ చౌదరి, మట్టా రామకృష్ణ, లింగబోయిన పుల్లారావు, సొసైటీ డైరెక్టర్లు ఏఎంసీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య అధికారి డాక్టర్ కళావతి భాయ్

టీ మీడియా, నవంబర్ 30,చింతకాని

ప్రభుత్వ ఆస్పత్రులలో రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారిణి కళావతి భాయ్ తెలిపారు. శనివారం మండల పరిధిలో కోదుమూరు పల్లె దవాఖానాను లచ్చగూడెం సబ్ సెంటర్‌ని చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సికేల్ సెల్ ఎనీమియా కార్యక్రమాన్ని ఏ విధంగా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. తర్వాత చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల స్టాక్ ప్రొసీజర్, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. తరువాత ల్యాబ్‌ని పరిశీలించి రోగులకి అన్ని విధాలుగా పరీక్షలు అన్ని ఆరోగ్య కేంద్రంలోని జరుగుతున్నాయా లేవా అని ఆరా తీసినారు సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని కార్యక్రమా